ప్రభుత్వ రంగ పరిశ్రమల మనుగడకు కృషి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు

విశాలాంధ్ర - విశాఖ: స్వాతంత్ర సమరయోధుడు, మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ప్రభుత్వ రంగ పరిశ్రమల మనుగడకు సీపీఐ కృషి చేస్తుందని, ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేటుపరం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు, ప్రజలు సన్నద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు విజ్ఞప్తి చేశారు. అల్లూరి 126వ జయంతి సందర్భంగా మంగళవారం బీచ్ రోడ్‌లోని అల్లూరి విగ్రహానికి సీపీఐ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లా పద్మనాభం మండలం పాండ్రంకి గ్రామంలో జన్మించిన అల్లూరిని కొయ్యూరు మండలం మంపలో బ్రిటిష్ వారు అతి కిరాతకంగా కాల్చి చంపారని గుర్తు చేసారు. దోపిడీకి గురవుతున్న అమాయక గిరిజనులను చైతన్యపరిచి, సాంప్రదాయ విశ్లంబులతో దాదాపు రెండు సంవత్సరాలు బ్రిటిష్ వారిని గడగడలాడించిన గొప్ప పోరాట యోధుడు అల్లూరి అని కొనియాడారు. ప్రైవేటు, కార్పొ రేట్ శక్తులకు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కట్టబెడు తోందని విమర్శించారు. గడిచిన రెండున్నర సంవత్సరాలుగా విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని పోరాటం చేస్తున్నా ఏమాత్రం పట్టించుకోక పోవడం అన్యాయమని అన్నారు.

జీవీఎంసీ తీరు ఘోరం

అల్లూరి జయంతి సందర్భంగా అల్లూరి విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులర్పించడానికి బీచ్ రోడ్‌లోని అల్లూరి సీతా రామరాజు విగ్రహం వద్దకు చేరుకున్న సీపీఐ జిల్లా ప్రతినిధి బృందాన్ని పోలీసులు నిలువరించారు. విశాఖ మేయర్, కలెక్టర్, కమిషనర్‌లు అల్లూరికి నివాళులర్పించిన తరువాతే అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేయాలని సదరు జీవీఎంసీ అధికారి పోలీసు అధికారులతో చెప్పడంతో పోలీసులు సీపీఐ నేతలను నిలువరించారు. అక్కడే ఉన్న సదరు జీవీఎంసీ అధికారి సీఐతో ఏర్పాట్లు మనం చేయడం, దండలు వారు వేయడం ఏమిటని? వారిని అక్కడే నిలువరించండని ఆదేశాలు జారీ చేశారు. విషయం తెలుసుకున్న సీపీఐ జిల్లా కార్యదర్శి పైడిరాజు స్పందిస్తూ ప్రజల సొమ్ముతో ఏర్పాట్లు చేసిన జీవీఎంసీ అధికారులు వారి సొంత నిధులు ఖర్చు చేసినట్టు కూయడం విడ్డూరంగా ఉందని ఆక్షేపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.విమల, ఎస్‌కె రెహమాన్, సి.ఎన్ క్షేత్రపాల్, నాయకులు టిఎస్ సుకుమారన్, ఎన్.నాగభూషణం, యు.నాగరాజు, కె.లక్ష్మణరావు, ఎ.ఆదినారాయణ, రాంప్రభు, ఎ.రవి, ఎ.దేముడమ్మ, జి.రవి శేఖర్, ప్రకాష్, తెడ్డు వెంకటేశ్వరరావు, సందీప్, నూకరాజు పాల్గొన్నారు.

మన్యం వీరుడు అల్లూరికి ఘన నివాళులు

విశాలాంధ్ర - అనకాపల్లి: సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిని తరిమి కొట్టడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ దేశం కోసం 27 సంవత్సరాల వయసులోనే తన ప్రాణాలను సైతం విడిచారని, ఏ గిరిజనుల కోసం అయితే సీతారామరాజు పోరాడారో ఆ ఆశయాలు నేటికీ పరిపూర్ణంగా నెరవేరడం లేదన్నారు. సరైన రహదారులు లేక గర్భిణీలు, చిన్నపిల్లలు రహదారుల మధ్యలోనే ప్రాణాలు విడుస్తున్నారని అన్నారు. ప్రజల కనీస అవసరాలు కూడా పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 2024లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వియ్యపు రాజు, నరాల శెట్టి సత్యనారాయణ, కోరిబిల్లి శంకర్రావు, జి.ఫణీంద్ర కుమార్, పప్పల ఈశ్వరరావు, శ్రీను, అప్పారావు, సన్యాసి, ఏరుకు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అనకాపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అల్లూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శులు జి.ఫణీంద్ర కుమార్, వియ్యపు రాజు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం 27 సంవత్సరాల వయసులో బ్రిటిష్ వారిని గడగడలాడించిన యోధుడు అల్లూరి అన్నారు. గిరిజనులు, బడుగు, బలహీన వర్గాల కోసం అల్లూరి సీతారామరాజు తన ప్రాణాలు సైతం విడిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ: విప్లవ వీరుడు స్వర్గీయ అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయుడు అని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలు పెదగంట్యాడ పోతిన సన్యాసిరావు భవన్‌లో మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఎల్లేటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ గాజువాక నియోజక వర్గ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ, సీపీఐ నాయకులు పల్లేటి పోలయ్య, జి.ఆనంద్, పి.దుర్గారావు, ఏఐటీయూసీ నాయకులు కె.రాజబాబు, అప్పారి విష్ణుమూర్తి, కె.అచ్యుతరావు, సోమేష్, మాధవరావు, యేల్లేటి దేముళ్లు తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 62వ వార్డులో గల అల్లూరి సీతారామరాజు కాలనీలో అల్లూరి విగ్రహానికి మంగళవారం సీపీఐ నాయకులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అల్లూరి స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కాండ్రేకులు సత్యాంజనేయ, గుడాల రాంబాబు, బగ్గం సత్యానందరావు, నూనెల సూరిబాబు, గండ అప్పారావు, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి: విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అలుపెరగని స్వాతంత్ర సమరయోధుడని పాయకరావుపేట శాసనసభ్యులు, అసెంబ్లీ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అధ్యక్షులు గొల్ల బాబురావు కొనియాడారు. నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వేంపాడు క్షత్రియ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని మంగళవారం ఆవిష్కరించారు. ఆయన జయంతి ఉత్సవాల సందర్భంగా విగ్రహావిష్కరణ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్, వైసీపీ నాయకులు వీసం రామకృష్ణ, అయినంపూడి బంగారు రాజు, ఎంపీడీవో దెందు కూరు సీతారామరాజు, తహశీల్దార్ ఎస్ఏ అంబేద్కర్, వైస్ ఎం పీపీ వీసం నారాయణరావు, కురందాసు నూకరాజు, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం తదితరులు పాల్గొన్నారు.

తగరపువలస: దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మన దేశాన్ని మనమే పరిపాలించుకుంటున్నా దోపిడీ పెరిగి పోయిందని, దీనికి వ్యతిరేకంగా మరో స్వాతంత్ర పోరాటం చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని సిపిఐ సీనియర్ నాయకులు అల్లు బాబురావు అన్నారు.

అల్లూరి సీతారామరాజు 126వ జయంతిని చిట్టివలస జీఆర్ భవన్ లో సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వామపక్షపార్టీలు ఒక్కటిగా విలీనమై ఈ పోరాటానికి పూనుకోవాలన్నారు. మోర అప్పలరాజు, కొండపు ఈశ్వరరావు తదితరులు మాట్లాడుతూ అల్లూరి చేసిన పోరాటం గుర్తు చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్‌లు తూతిక సోమరాజు, చిల్ల నర్సింహులు, కానూరి రాంబాబు, మావూరి వీర్రాజు, నూలు ఆదినారాయణ, సూరిబాబు, రామారావు, చిన్నా రావు తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి: గిరిజనుల హక్కుల కోసం బ్రిటిష్ వారిని ఎదిరించి 26 ఏళ్లకే అమరుడైన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్.శ్రీనివాసరావు ఉద్బోధించారు. అల్లూరి 126వ జయంతి సందర్భంగా జీవీఎంసీ 97వ వార్డు, సుజాతనగర్ సమీపంలోని గిరిప్రసాద్ నగర్ సిపిఐ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి యువత సరైన ఉపాధి లేక మత్తుకు బానిసలై జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కే.నారాయణ రావు, ఏ.రమణ, జిమల్లేష్ యువకులు పాల్గొన్నారు.

నర్సీపట్నం: గొలుగొండ మండలం చీడిగుమ్మల, చోద్యం, పాతూరు ప్రాంతాలలో సీపీఐ ఆధ్వర్యంలో అల్లూరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ ఆ రోజుల్లో ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలు తెల్లదొరల చేతిలో అనేక దురాగతాలకు దోపిడీలకు అన్యాయాలకు గురయ్యారని,



బ్రిటిష్ పాలకుల కాలంలో కాంట్రాక్టర్లు ఇచ్చే కూలి సరిపోయేది కాదని, వీటన్నింటిపై అల్లూరి సీతారామరాజు పోరాడి ప్రాణాలను సైతం అర్పించారని కొనియాడారు. అల్లూరి సీతారామరాజు ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నేటి పాలకుల పరిపాలనపై ప్రజా వ్యతిరేక విధానాన్ని ఎండగడుతూ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎస్.గిరిబాబు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎల్.వి.రమణ, సిపిఐ మండల కార్యదర్శి మేకా భాస్కర్ రావు, గొల్లి మాణిక్యం, ఏ.ఐ.వై.ఎఫ్ నాయకులు జి.రాధాకృష్ణ, పి.ప్రసాద్, పి.బాలరాజు, రాజు, రాము, బాబులు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం: పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీలో అల్లూరి 126వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ మల్లికార్జున, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై అల్లూరికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు మన ప్రాంతంలో పుట్టటం మనకు ఎంతో గర్వకారణం అని ఆయన జీవితం మనకు ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు.

ప్రపంచంలో పెద్దన్న పాత్ర వహించే అమెరికా వంటి దేశాలకు క్యూబా, వెనిజులా, వియత్నాం లాంటి చిన్న చిన్న దేశాలు కూడా అల్లూరి బాటలోనే గెరిల్లా వంటి యుద్ధం చేసి అమెరికాను గడగడలాడించారని గుర్తు చేశారు. తరువాత పాండ్రంగి పంచాయతీకి సంబంధించి ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులు మరికొద్ది రోజుల్లోనూ టెండర్ పూర్తయ్యాక మొదలు పెట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి సంబంధించి మూడు మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఏఎంసీ ఛైర్మన్, స్థానిక ఎంపీటీసీలు, సర్పంచులు, పిఎసిఎస్ ఛైర్మన్లు, మూడు మండలాల మండల స్థాయి అధికారులు, స్థానిక సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

4,469 ధృవపత్రాలు పంపిణీ: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: జగనన్న సురక్ష కార్యక్రమంలో 4,469 ధృవపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా మంగళవారం 12 మండలాల పరిధిలోని 20 సచివాలయాల్లో జగనన్న సురక్ష ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. 20,314 గృహాల నుంచి వాలంటీర్ల యాప్‌లో వివిధ సర్టిఫికెట్ల కోసం 19,210 వినతులు రాగా, 15,089 టోకెన్లు నమోదు చేయడం జరిగింది. 10,590 దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడం జరిగిందని, అందులో 4,469 సర్టిఫికెట్లు పంపిణీ చేశామని, 78 దరఖాస్తులు తిరస్కరణకు గురి కాగా మిగిలిన 6043 సర్టిఫికెట్లు పంపిణీ చేయటం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అదే విధంగా జగనన్న సురక్ష శిబిరాలలో మూడు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి అక్కడికక్కడే దరఖాస్తులు తీసుకొని ఆన్లైన్ చేసి ధృవపత్రాలు జారీ చేసి పంపిణీకి ఆదేశించటం జరిగిందన్నారు. ధృవపత్రాల జారీపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశించారు.

గిరిజన చట్టాలకు రక్షణ ఏది సారూ.....!

తహశీల్దార్ కార్యాలయానికి ఎదురుగా గిరిజనేతరుడి ఇష్టారాజ్యం

విశాలాంధ్ర - అరకు లోయ: పరిపాలన వికేంద్రీ కరణలో భాగంగా ప్రభుత్వం జిల్లాలను విభజించినా ఏ ప్రాంతంలో కూడా పరిపాలన సజావుగా సాగడం లేదు. ముఖ్యంగా అల్లూరి సీతా రామరాజు జిల్లా పాడేరు మన్యప్రాంతంలో గిరిజన చట్టాలను ధిక్కరించే విధంగా అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. మన్య ప్రాంత చట్టాల ప్రకారం గిరిజన ప్రాంతంలో అధికారులకు పూర్తిస్థాయిలో అధికారాలు ఉంటాయి. అయితే అధికారులు మాత్రం తమ అధికారాన్ని పక్కనపెట్టి గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతున్నారు. అరకులోయ మండలం ఏజెన్సీ ప్రాంతమైనప్పటికీ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందడంతో అరకులోయ అన్ని విధాలుగా దినదినాభివృద్ధి చెందుతుంది. దీన్నే ఆసరాగా చేసుకుని కొంతమంది బినామీ పేరులతో అక్రమ నిర్మాణాలను జోరుగా చేపడుతుండగా మరి కొంతమంది తహశీల్దార్ కార్యాలయాల ఎదురుగానే చట్టాలను దిక్కరించి అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారు. దీనికి నిదర్శనమే మండలం కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయానికి ఎదురుగా కూతవేటు దూరంలో గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా పంచాయతీ, రెవెన్యూ అధికారులు ఎందుకు పట్టించుకోవటం లేదని గిరిజనులు, గిరిజన సంఘాల నేతలు ప్రశ్నిస్తున్నారు. స్థలం కోర్టు కేసు ఉంటుండగా అక్రమ నిర్మాణం చేపడుతుండడంతో స్థానిక పంచాయతీ నిర్వాహకులపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులంతా మామూళ్ల మత్తులో మునిగి తేలుతూ చట్టాలను ధిక్కరిస్తూ గిరిజనేతరులకు వత్తాసు పలుకుతూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని పలువురు మండి పడుతున్నారు. అధికారుల మౌనం పాలకుల సహకారం వలనే ఎండపల్లి వలస గ్రామంలో ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలు పెరుగుతున్నాయని గిరివాసులు చెప్పుకుంటున్నారు. చట్టాలను రక్షించవలసిన అధికారులే వాటిని భక్షించే విధంగా పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. మన్య ప్రాంతంలో నిర్మాణాలకు తప్పనిసరిగా పంచాయతీ కార్యాలయం అధికారుల అనుమతులు, రెవెన్యూ శాఖ అధికారుల అనుమతులు తప్పనిసరిగా ఉండాల్సిందే. అయితే ఏజెన్సీ ప్రాంతంలో అధికారికంగా అనుమతులు ఇవ్వడానికి వారికి ఎటువంటి హక్కులు లేవు. దీనివలన వారు అనాధికారికంగా అనుమతులు మంజూరు చేస్తూ నాలుగు పైసలు వెనకేసుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, సబ్ కలెక్టర్ అభిషేక్ స్పందించి తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా జరుగుతున్న గిరిజనేతరుల అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

ఎన్నికల నిర్వహణలో బూత్ లెవల్ అధికారులదే కీలక పాత్ర

కలెక్టర్ డా ఎ.మల్లిఖార్జున

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ప్రజా స్వామ్య దేశమైన భారతదేశ ఎన్నికల నిర్వహణలో బూత్ లెవల్ అధికారులు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ డా ఏ మల్లిఖార్జున అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక వీఎమ్మార్డీఏ చిల్డ్రన్ ఎరినాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఇఆర్ఓలు, ఎఇఆర్ఓలు, సూపర్ వైజర్లు, బూత్ లెవల్ అధికారులకు "స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2024"పై రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ డా ఏ మల్లిఖార్జున, జాయింట్ కలెక్టర్ కెయస్ విశ్వనాథన్, డీఆర్వో శ్రీనివాసమూర్తిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఇప్పటి నుండే శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అక్టోబరు, నవంబరు నెలల్లో ఎస్ఎస్ఆర్ డ్రాఫ్ట్ రిలీజ్ చేయవలసి వుంటుందని అన్నారు. ఓటర్ల జాబితా తయారీలో ఒత్తిడికి లోను కాకుండా ఖచ్చితత్వంతో కూడిన జాబితాను తయారు చేయాలన్నారు. ఆగష్టు 2, 3 తేదీలలో కేంద్ర ఎన్నికల అధికారులు విశాఖలో అన్ని జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. అంతకు ముందు అల్లూరి సీతారామ రాజు 126వ జయంతి సందర్భంగా అల్లూరి చిత్ర పటానికి పూలమాలాంకరణ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు హుస్సేన్ సాహేబ్, భాస్కర్ రెడ్డి, వి.యం.ఆర్.డి.ఎ. ఎస్టేట్ అధికారి లక్ష్మణరెడ్డి, డిప్యూటీ కలెక్టర్లు, ఇఆర్ఓలు, ఎఇఆర్ఓలు, సూపర్ వైజర్లు, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటా సంక్షేమ ఫలాలు

ఉప ముఖ్యమంత్రి బూడి

విశాలాంధ్ర - వి.మాడుగుల: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో ప్రతీ ఇంటా సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. మంగళవారం మాడుగుల మం డలం అవురువాడ సచివాలయం పరిధిలో శివారు గ్రామలైన టి.కొత్తపట్నం, తిరువాడ, అవురువాడ, అవురువాడలో గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన 879 గృహాలను సందర్శించి ప్రజలకు ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు వివరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవురు వాడ సచివాలయం పరిధిలోని ప్రజలకు వివిధ సం క్షేమ పథకాల ద్వారా రూ.10కోట్ల 11లక్షల 80వేల 346 కోట్ల రూపాయలు లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా జగనన్న గృహ పథకం ద్వారా రూ.2.97 కోట్లతో 165 గృహాలు మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెదబాబు, వైస్ ఎంపిపి తాళపురెడ్డి వెంకటరాజారామ్, కె.శ్రీనివాసరావు, ఎంపిడిఓ మీనాకుమారి, సర్పంచ్ కె.త్రిమూర్తులు, మండల స్థాయి అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

26 మంది వార్డు ఎమినిటీస్ కార్యదర్శులకు ఏఈ పనులు అప్పగింత

గందరగోళంగా మారిన పబ్లిక్ వర్క్స్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఇటీవల సచివాలయ వార్డ్ ఎమినిటీస్ కార్యదర్శులకు ఇంజనీరింగ్ విభాగంలో ఏఈ నిర్వహించే పనులు అప్పగించడంపై తీవ్ర గందరగోళం ఏర్పడింది. దాదాపు 26 మందికి వార్డు ఇమ్యూనిటీస్ కార్యదర్శులకు పలు విభాగాల్లో వార్డులు కేటాయించారు. పబ్లిక్ వర్క్స్, మెకానికల్, ఎలక్ట్రికల్ విభాగాలకు కేటాయించడం తో ఆయా విభాగాల్లో పనులు గందరగోళంగా మారాయి. ముఖ్యంగా పబ్లిక్ వర్క్స్ విభాగంలో అవగాహన లేని ఎమ్యూ నిటీస్ కార్యదర్శులకు సివిల్ వర్క్స్ అప్పగించడంతో పనులు ముందుకు సాగడం లేదని అనేవార్డుల్లో కార్పొరేటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్క్ ఇన్స్పెక్టర్ క్యాడర్ కలిగిన వీరు మెజర్మెంట్ బుక్ నమోదు ఎలా చేస్తారని మరొక కాంట్రాక్టర్లు ఆందోళన చెందుతున్నారు. ఎలాగైతే తాము వర్క్ టెండర్లు వెయ్యబోమని, క్షేత్రస్థాయిలో ఎమినిటీస్ కార్యదర్శులు తమకు ముప్పతిప్పలు పెడతారని, కొంత మంది కాంట్రాక్టర్లు ఇప్పటికే ఇంజనీరింగ్ శాఖ అధికారులకు తెలియజేసినట్లు సమాచారం. గ్రాడ్యుయేట్ ఇంజనీర్లుగా ఉన్న ఎనిమిది మందిని పక్కన పెట్టి సెక్రటరీలకు వార్డుల బాధ్యతలు అప్పగించడంపై కూడా తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. రానున్న ఎన్నికల నేపథ్యంలో వార్డులు అభివృద్ధిపై కేంద్రీకరించిన కార్పొరేటర్లకు కొత్త చిక్కు వచ్చి పడింది. అవగాహన లేని, అను భవం లేని వార్డ్ ఎమినిటీస్ కార్యదర్శులు వార్డుల్లో అభివృద్ధి పనులు ఎలా పర్యవేక్షణ చేస్తారని ప్రశ్నిస్తున్నారు.

గీతంలో మైక్రోవాసుక్యులర్ వర్క్‌షాప్

విశాలాంధ్ర - మధురవాడ: గీతం దంత వైద్య కళాశాల, ఆసుపత్రి ఓరల్ మేక్సియోఫేషియల్ సర్జరీ విభాగం ఆధ్వర్యంలో దంత వైద్యులకు మైక్రోవాసుక్యులర్‌పై రెండు రోజుల వర్క్‌షాప్‌ను నిర్వహించినట్లు విభాగాధిపతి డాక్టర్ ఎన్.వి.వి.సత్యభూషణ్ తెలిపారు. చెన్నైకి చెందిన సవిత దంత వైద్య కళాశాల శస్త్ర చికిత్స విభాగం నిపుణులు డాక్టర్ సెంథిల్ మురుగన్, డాక్టర్ కార్తీరవన్‌లు రిసోర్సు పర్సన్‌లుగా హాజరై ముఖానికి జరిగే శస్త్ర చికిత్స విధానాలను వివరించారని తెలిపారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రిసెర్చి ఆపరేషన్ దియేటర్‌లో మంగళవారం దంత వైద్యానికి క్రింది దవడ శస్త్ర చికిత్స, కాలిఎముకను ఆధారంగా చేసుకుని శస్త్ర చికిత్స జరిపే విధానాలను నిపుణులు ప్రత్యక్షంగా చేసి చూపించారని తెలిపారు. ఈ సందర్భంగా వర్క్‌షాప్‌లో పాల్గొన్నవారికి గీతం దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సీతారామరాజు సర్టిఫికేట్‌లను అందజేశారు.

లీజులు పునరుద్ధరించాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రాష్ట్రంలో కేటాయించిన గనుల లీజులు పునరుద్ధరించి, గడువులు పెంచేందుకు కృషి చేయాలని 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు మంత్రి గుడివాడ అమర్నాథ్‌ని వారి నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ విజయనగరం జిల్లాలోని గర్భం మైన్స్ ద్వారా మాంగనీసు, సరిపల్లి ఇసుక రీచ్ నుంచి ఇసుకను ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్‌కు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ నేడు గడువు ముగిసింది అన్న పేరుతో ఈ లీజులపై గడువు పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సీపీఎం నాయకులు పి.శ్రీనివాసరాజు, వైటి దాస్, యు.రామస్వామి, చిరంజీవి, మరిడయ్య పాల్గొన్నారు.

డెంగీపై ర్యాలీలు నిర్వహించాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఎ.హేమంత్ పాయకరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగీ వ్యాధి నివారణ మాసోత్సవాల్లో భాగంగా సచివాలయాల్లో ర్యాలీలు నిర్వహించి డెంగీ వ్యాధిపై అవగాహన కల్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు బి.విద్యాసాగరరావు, వి.పద్మప్రియ, ఎంపిహెచ్ఈఓ పివి రమణ, ఎంపిహెచ్ఎస్ ఎం.నాగే శ్వరరావు, పీహెచ్ఎన్ కె.శాంతి రత్నం, హెచ్‌వి జి.విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టవర్ ఏర్పాటుకు స్థల పరిశీలన

విశాలాంధ్ర - అనంతగిరి: మండలంలో గుమ్మకోట పంచాయతీలో కొత్తపేట గ్రామంలో గుమ్మకోట సర్పంచ్ ఆధ్వర్యంలో బి.ఎస్.ఎన్.ఎల్ టవర్ ఏర్పాటుకు స్థలం పరిశీలన చేశారు. కొత్తపేట గ్రామంలో స్థలం లేకపోవడంతో ప్రైవేట్ భూయజమాని మొహరం పూడి ఆదిత్య, నీలిమకు చెందిన సర్వే నెంబర్ 52లో 5సెంట్లు భూమిని టవర్ నిర్మాణానికి తీసుకోగా స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఓ. కోటిబాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - యలమంచిలి: మండలంలో రాంబిల్లి, దిమిలి పీహెచ్‌సీలలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తల సమస్యలను మంగళవారం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జి.దేముడునాయుడు అడిగి తెలుసుకున్నారు. గతం కంటే పని ఒత్తిడి విపరీతంగా పెరిగిందని, నాసిరకమైన ఫోన్లతో అనేక పనులు చేయమంటున్నారని, ఆ ఫోన్లు పనిచేయడం లేదని సాంకేతిక లోపాలుంటే తమపై ప్రతి ఒక్కరు కోప్పడుతున్నారని, సచివాలయ సిబ్బందితోపాటు, మెడికల్ అండ్ హెల్త్ సిబ్బంది కూడా మాపైన వేధింపులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకులు పి.మంగా, ఎం.నూకరత్నం, ఆర్.తలుపు లమ్మ, వెంకటలక్ష్మి, రామలక్ష్మి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

డీసీఆర్ సేవా రథం ప్రారంభం

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి, తగరపువలస ప్రాంతాలలో ప్రజలకి సేవలందించే నిమిత్తం దుర్గా శేఖర్ సేవా రథం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎల్‌కెవి రంగారావు అన్నారు. సన్ స్కూల్ ఆవరణలో భీమిలి నీడి వెల్ఫేర్ ఆధ్వర్యంలో వెంపాడ వెల్ఫేర్ సొసైటీ సారథ్యంలో దుర్గా శేఖర్ స్వంత నిధులతో ఎనిమిది లక్షల రూపాయల విలువైన డీసీఆర్ సేవారథం ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేయాలని అభిలషించారు. డీసీఆర్ సేవారథం దాత దుర్గా శేఖర్ మాట్లాడుతూ తన తల్లిదండ్రుల స్ఫూర్తితో, కుటుంబ సభ్యుల సహకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలను చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో భీమిలి నీడి వెల్ఫేర్ అధ్యక్షులు కైతపల్లి శ్రీనివాస్, వెంపాడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు, భీమిలి నీడి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు వెంపాడ శ్రీనివాసరెడ్డి, భీమిలి నీడి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ ఎన్ఎల్ రావు, రాజేటి బసవ కృష్ణ మూర్తి, డాక్టర్ ఆదిత్య ముమ్మిడిశెట్టి, సన్నీ కాళ్ళ, సూర్య శ్రీనివాస్ ముసునూరి, అడిదం కిషోర్, ఎస్ రమణ ప్రసాద్, సతీష్ వాండ్రాసి, సురేష్ కుమార్ కాకర, శివ దలాయి, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

యూబీఐ ప్రగతి కిసాన్ క్రెడిట్ మేళా

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఉమాపతి ఆధ్వర్యంలో మహిళల అభివృద్ధి కోసం యూనియన్ బ్యాంక్ ప్రవేశపెట్టిన అనేక పథకాలపై లోడగలవాని పాలెం పంచాయతీ నెల్టేర్ గ్రామంలో మహిళలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం యూనియన్ బ్యాంక్ ఏజీఎం సుధాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.



వ్యవసాయదారుల అభివృద్ధి కోసం ప్రత్యేకించి మహిళల అభివృద్ధి కోసం యూనియన్ బ్యాంక్ కృషి కే షాద్ మహిళా వికాస్, కృషి బంగారు లోన్స్ తదితరాలు వినియోగించుకోవాలన్నారు. లోన్లన్నీ తక్కువ వడ్డీతోటే మహిళలకు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న హుండీ ఆదాయం రూ.2.05 కోట్లు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి హుండీ లెక్కింపు 14 రోజులకు గాను నగదు రూ.2,05,72,705 ఆదాయం లభించింది. ముడుపులు మొక్కు బడులు, కానుకల రూపములో బంగారం: 000:100:500 గ్రాములు, వెండి: 013 కేజీల 500గ్రాములు భక్తులు సమర్పించుకున్నారు.

హుండీ లెక్కింపునకు ఆలయ కార్యనిర్వాహణాధికారి వి.త్రినాథరావు ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు, ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి భ్రమరాంబ, రమణమూర్తి, రమేష్, నరసింహరాజు, దేవాదాయ శాఖ అధికారులు ఇన్స్పెక్టర్ సిబ్బంది హాజరయ్యారు.

క్షేత్రస్థాయిలో సమస్యలన్నీ పరిష్కరిస్తాం: మంత్రి అమర్నాథ్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: నియోజకవర్గంలో గల గ్రామాలలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. మండలంలో బవుల వాడ పంచాయతీ దర్జీ నగర్ గ్రామంలో ఎంపీపీ గొర్లి సూరి బాబు నేతృత్వంలో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అమర్నాథ్ పాల్గొన్నారు. ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందజేసిన పథకాలను లబ్ధిదారులకు వివరించారు. గ్రామంలో మురుగునీటి వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వలన పడుతున్న ఇబ్బందులను స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే అమర్నాథ్ స్పందించి కాలువల నిర్మాణానికి 15 లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు ప్రకటించారు. దర్జీ నగర్‌లో 19 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ డ్రైన్లను, బవులవాడలో పది లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ కాలువలు, రోడ్లను, సుమారు పది లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన ఇంటింటి కొళాయిలకు అవసరమైన పైప్ లైన్లను, రావుగోపాలరావు కాలనీలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. పార్టీ కార్యకర్త నక్కిన సోమేశ్వరరావు కిడ్నీ వ్యాధితో తీవ్రంగా బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని మంత్రి అమర్నాథ్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న అమర్నాథ్ వెంటనే సంబంధిత వైద్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్య సహాయం అందిస్తామని సోమేశ్వరరావుకు హామీ ఇచ్చారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, పేదల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా జయంతిని పురస్కరించుకొని స్థానిక తుమ్మపాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం అల్లూరి సీతారామరాజు, వంగవీటి మోహనరంగ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

గంగవరం పోర్టును స్తంభింపజేస్తాం: ఎమ్మెల్యే తిప్పల

విశాలాంధ్ర - పెదగంట్యాడ: అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం మొండి వైఖరి విడనాడక పోతే పోర్టు ను స్తంభింపజేస్తామని గాజువాక నియోజక వర్గ శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి హెచ్చరించారు. కనీస వేతనాలు పెంచాలని గంగవరం పోర్టు వర్కర్స్ యూనియన్, రాజకీయ, నిర్వాసిత సంఘాలకు చెందిన నాయకులు మంగళవారం పెదగంట్యాడ ఉక్కు ఆసుపత్రి కూడలిలో నిరవదిక నిరసనలు చేపట్టారు. గంగవరం పోర్టు ఉద్యోగులు చేపట్టిన నిరవధిక నిరసన కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగిరెడ్డి హాజరై సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. గంగవరం పోర్టు కార్మికులకు కనీస వేతనం రూ 36 వేలు ఉండాలని అన్నారు. కనీస వేతనాలతో పాటు ఉద్యోగ భద్రత, న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం పోర్టు కార్మికులు ఆందోళనలు చేపట్టినప్పటికీ యాజమాన్యంలో చలనం లేదన్నారు. జిల్లా కలెక్టర్ సమక్షంలో కార్మికుల సమస్యలపై చర్చలు జరిగినప్పటికీ గంగవరం పోర్టు యాజమాన్యం సమస్యలు పరిష్కరించడానికి ముందుకు రాకపోవడంతో సమస్య జటిల మైందని అన్నారు. గాజువాక నియోజక వర్గం సీపీఐ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ గంగవరం పోర్టు కార్మికులు కనీస వేతనాల కోసం పోరాడుతుంటే పోలీస్ బలగాలతో ఉద్యమాన్ని అణచి వేయడానికి యాజమాన్యం ప్రయత్నిస్తుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, చింతల పూడి వెంకటరామయ్య, జనసేన రాష్ట్ర నాయకులు కోన తాతారావు, 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు, పోర్టు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అన్ని సదుపాయాలతో టిడ్కో ఇళ్లు: ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

విశాలాంధ్ర - యలమంచిలి: పట్టణ జాతీయ రహదారి పక్కన నిర్మించిన 432 టిడ్కో గ్రహాలను సోమవారం నాడు రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రారంభించి లబ్ధిదారులకు అందజేద్దామనుకున్న సంగతి ప్రజలకు విధితమే. కానీ వర్షం పడటంతో ఆయన పట్టణ వైసిపి కార్యాలయంలో కొంతమందికి నమూనా తాళాలు ఇచ్చారు.మిగతా లబ్ధిదారులకు మంగళవారం యలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే యూ.వి.రమణమూర్తి రాజు(కన్నబాబు) స్వయంగా తాళాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుమారు రూ.2 వేల కోట్ల రూపాయలు బకాయి పడి డబ్బులు చెల్లించకోవడంతో సంస్థ గృహ నిర్మాణ పనులను మధ్యలోనే ఆపేసి వెళ్లిపోయారన్నారు. అనంతరం మన వైసిపి ప్రభుత్వ ముఖ్యమంత్రి అత్యున్నతంగా ఆలోచించి అరకొర సదుపాయాలతో లబ్ధిదారులకు ఇల్లు అందించడం కన్నా మొత్తం అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసి అందివ్వాలనే ఆలోచనతో టిడ్కో గృహ సముదాయాలలో ఇళ్లను పరిపూర్ణంగా ముస్తాబు చేసి సిమెంట్? రోడ్లు, కరెంటు, నీటి వసతితో ఇవ్వాలనుకున్నందునే ఆలస్యమైందన్నారు. లబ్ధిదారులంతా ఉమ్మడిగా ఒక కమిటిని ఏర్పర్చుకుని సఖ్యతగా మెలుగుతూ గృహాలకి సంభందించిన నిర్వహణను చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ యూ.సుకుమార్ వర్మ, మున్సిపల్ చైర్మన్ పిల్లా రమాకుమారి, ఇంచార్జ్ మున్సిపల్ కమీషనర్ వీరయ్య, వైస్ చైర్మన్ గుప్తా,వైసిపి పట్టణ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర, కౌన్సిలర్లు అచ్యుతరావు, పిట్టా సత్తిబాబు, తుంపాల శ్రీనివాస్, మరిణీశ్వర్రావు, మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్ రావు, మున్సిపల్ సిబ్బంది పిడుగు సంతోష్, టీపీఓ శ్రీలక్ష్మీ, ఆర్వో నీలిమ, ఆర్ఐ గోవింద్, మెప్మా సీఎంఎం పద్మావతి, వైసిపి నాయకులు పిల్లా త్రినాథ్ పాల్గొన్నారు.

రాజర్ 40 అల్ట్రా ఆవిష్కరించిన మోటరోలా

విశాలాంధ్ర - విశాఖ సిటీ: భారతదేశపు అత్యుత్తమ 5జీ స్మార్ట్ ఫోన్ బ్రాండ్, ఫ్లిప్ ఫోన్‌ల మార్గదర్శి అయిన మోటరోలా తన ఫ్లాగ్‌షిప్ రేజర్ స్మార్ట్ ఫోన్‌ల సిరీస్‌లో సరికొత్త జోడింపులు మోటోరోలా రేజర్ 40 అల్ట్రా, రేజర్ 40 ఆవిష్కరణతో ఈరోజు మళ్లీ భారతీయ స్మార్ట్ ఫోన్ మార్కెట్‌లో సంచలనం కలిగించింది. ఈ ఆవిష్కరణ ఫోల్డబుల్ స్మార్ట్ ఫోన్‌ల తీరు తెన్నులను ఫ్లిప్ చేయడానికి అత్యాధునిక సాంకేతికత, స్టైల్-డ్రైవెన్ సెల్ఫ్ ఎక్స్ ప్రెషన్‌లతో కూడిన ఐకానిక్ రేజర్‌ను తిరిగి తీసుకువస్తుంది. మోటరోలా ఈ రోజు నగరంలో జరిగిన లాంచ్ ఈవెంట్‌లో భారతదేశపు ప్రముఖ బాలీవుడ్ నటి కృతి సనన్‌ను తన కొత్త ప్రచారకర్తగా ప్రకటించింది. రాజర 40 అల్ట్రా. ఇది ఫ్లిప్ క్లోజ్ చేసిన సమయంలో యావత్ పరిశ్రమలోనే చాలా సన్నని ఫ్లిప్ స్మార్ట్ ఫోన్. శక్తివంతమైన స్నాప్ డ్రాగన్ 8ం జెన్ 1 మొబైల్ ప్లాట్‌ఫామ్, సమర్థవంతమైన బ్యాటరీ, ఫ్లిప్ ఫోన్‌లో అతిపెద్ద ఎక్స్ టర్నల్ డిస్‌ప్లే. దీనిని అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అందుబాటులో తీసుకొచ్చామని ఆ సంస్థ ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు.

రోడ్డు మధ్యలో నీటి గుంత

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో చందక పంచాయతీ పరిధిలో ఉన్న జంక్షన్ వద్ద ఆనందపురం - బోని రోడ్డు మధ్యలో నీటి గుంత నిత్యం వాహనదారుల్ని భయభ్రాంతులకు గురిచేస్తుంది. ఈ రోడ్డుపై రోజు అనేక వాహనాలు వేల సంఖ్యలో తిరుగుతుంటాయి. ఇక్కడ అనేక ప్రమాదాలు జరిగినా కూడా ప్రజలు ప్రాణాలు పోతున్నా అటు అధికారులు గానీ, ఇటు నాయకులు గానీ పట్టించుకోవడంలేదని వాహనదారులు ప్రజలు తీవ్ర ఆవేదన చెందుతున్నారు అనేకసార్లు ఈ సమస్య గురించి తెలియజేసినప్పటికీ కూడా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు అని వాదనైతే బలంగా వినిపిస్తుంది. రాత్రివేళ నిత్యం మార్కెట్ వచ్చే రైతులు బెంబేలెత్తి పోతున్నారు. ఈ గుంతలు వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికార యంత్రాంగం దృష్టి పెట్టి సమస్యను పరిష్కారం చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయాలి

విశాలాంధ్ర - పెందుర్తి: దేశ వ్యాప్తంగా ఆహార పదార్థాల ధరలు వేగంగా పెరుగుతూ సామాన్యులకు భారం అవుతున్నాయని ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ నెల రోజుల వ్యవధిలో నే టమోటా ధర మూడింతలై 160 రూపాయలు దాటిందని తెలిపారు. అలాగే పప్పులు, పాలు, కూరగాయలు, ఇతర నిత్య అవసరాల ధరలన్నీ పైపైకి చూస్తున్నాయన్నారు. వాతావరణ మార్పుల్నీ, ముఖ్యంగా వర్షాభావ పరిస్థితిలను చూస్తే రానున్న ఖరీఫ్ లో కూడా దిగుబడి సరిగా ఉండకపోవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వాలు ప్రత్యామ్నాయాలు చూడకపోతే తిండికి, పోషకాహారానికి ఎక్కువ మంది ప్రజలు దూరమౌతారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ధరలు నుంచి ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టాలని కోరారు.

వాలంటీర్ కుటుంబానికి అండగా ఎంపీ దంపతులు



విశాలాంధ్ర - కొయ్యూరు : నాలుగు నెలల చిన్నారిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న వాలంటీర్ కుటుంబాన్ని నేను సైతం శివప్రసాద్ పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. మండలంలోని యు.చీడిపాలెం పంచాయతీ మర్రిపాకలు గ్రామ వాలంటీర్ కొర్ర సత్తిబాబు సాయి దంపతుల నాలుగు నెలల బాబు ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రికి తరలించిన ఫలితం లేక మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అరకు ఎంపీ గొడ్డేటి మాధవి తక్షణం బాదిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని ఆమె భర్త నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్‌కు తెలిపారు. ఎంపీ ఆదేశాలతో మర్రిపాకలు వెళ్లిన శివప్రసాద్ వాలంటీర్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పడంతో పాటు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మంప ఎస్సై లోకేష్ కుమార్ సర్పంచ్ దడాల రమేష్ తో కలిసి పంచాయతీ పరిధి గ్రామాల యువతకు 15 వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు.

బల్లోరడలో ఎలుగుబంటి మృతి

విశాలాంధ్ర - హుకుంపేట: మండలంలోని రంగశీల పంచాయతీ బల్లోరడ గ్రామంలో అనుమానాస్పదంగా ఎలుగుబంటి మృతి చెందింది. మంగళవారం ఉదయం 9:30 గ్రామస్తుల కొంతమంది మామిడి తోట గరువు వద్ద మామిడిపల్లి సేకరణకు వెళ్ళినప్పుడు కొన ఊపిరితో ఉన్న 11 సంవత్సరాల వయసుగల ఆడ ఎలుగుబంటి కనిపించింది. గ్రామస్తులు పరుగులు తీస్తూ గ్రామంలో సమాచారం అందించారు. గ్రామ పెద్దలు ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌కి సమాచారం అందించగా అయితే అప్పటికే కొన ఊపిరితో కొట్టుకుంటున్న ఎలుగు బంటి మృతి చెందింది. పాడేరు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ డీఎఫ్‌ఓ కే వినోద్ కుమార్, పాడేరు టీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ కు, హుకుంపేట పశు వైద్యాధికారి కే చరణ్ తమ సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన ఎలుగుబంటిని పరిశీలించి శవ పంచానామ నిర్వహించి మంట పెట్టి కాల్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ దేవి రాజేశ్వరి, బీట్ ఆఫీసర్ ఆమిని, పశు వైద్య సిబ్బంది అశోక్, స్థానిక సచివాలయం ఏ హెచ్ ఏ ఎం ప్రేమ మళ్ళీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం జగనన్న సురక్ష

విశాలాంధ్ర - దుంబ్రిగుడ: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం పేదలకు వరం లాంటిదని ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శెట్టి గోపాల్ అన్నారు. మంగళవారం దుంబ్రిగుడలోని ఆ పార్టీ కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకునేలా కార్యకర్తలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శెట్టి ఆనంద్, మండల్ కన్వీనర్ గణపతి, నాయకులు బాకా సింహాచలం, చిక్కుడు మల్లేష్, మోహన్, బాబుజీ తదితరులు పాల్గొన్నారు.

బంధన్ మ్యూచువల్ ఫండ్ ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఓపెన్-ఎండెడ్ ఈక్విటీ స్కీమ్ బంధన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఫండ్‌ను ప్రారంభించినట్లు బంధన్ మ్యూచువల్ ఫండ్ వెల్లడించింది. ఇది పెట్టుబడిదారులకు ఆర్థిక సేవల రంగంలో బహుళ-సంవత్సరాల వృద్ధి అవకాశాల నుండి ప్రయోజనం పొందే అవకాశాన్ని అందిస్తుందని బంధన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఫండ్ కోసం ఫండ్ మేనేజర్ సుమిత్ అగర్వాల్ తెలిపారు. ఈ ఆకర్షణీయమైన వాల్యూ చైన్ అంతటా విస్తృత శ్రేణి అవకాశాలను ఉపయోగించుకోవడంలో బలమైన వారసత్వం, నైపుణ్యం కలిగిన బృందం ద్వారా ఫండ్ చురుకుగా నిర్వహించబడుతుందన్నారు. ఇది పెట్టుబడిదారులకు ఆర్థిక వ్యవస్థ యొక్క వృద్ధి కథనం నుండి ప్రయోజనం పొందే అవకాశాన్ని అందిస్తుంది. కొత్త ఫండ్ ఆఫర్ సోమవారం, జూలై 10, 2023న తెరవబడుతుందని, జూలై 24, 2023 సోమవారం ముగుస్తుందన్నారు.

వైసీపీతోనే సమస్యలు పరిష్కారం



విశాలాంధ్ర - చింతపల్లి: సమస్యల పరిష్కారం వైసీపీతోనే సాధ్యమని బలవం పంచాయతీ సర్పంచ్ కొర్ర రమేష్ నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలో నెలకొన్న త్రాగునీటి సమస్య పరిష్కారానికి అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి 1,50,000 రూపాయల నిధులు కేటాయించడంతో పంచాయతీలోని గుంజి వీధి గ్రామంలో బోర్ నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ఈ బోరు ఏర్పాటుతో గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కరించినట్లు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటరీ కృపసాగర్, కాంగ్రెస్ నాయకుడు రామకృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

36 గంటల అంగన్వాడీ ధర్నా జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్ర వ్యాప్తంగా అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 10,11వ తేదీల్లో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద జరగనున్న 36 గంటల ధర్నాలను జయప్రదం చేయాలని కోరుతూ మంగ ళవారం జగదాంబ వద్ద గల సిఐటియు ఆఫీసులో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్‌వి కుమార్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎల్లపు తులసిలు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు తెలంగాణ కంటే అధిక వేతనాలు చెల్లిస్తానని హామీ ఇచ్చారని, కానీ నేటికీ ఆ హామీ నెరవేర్చలేదన్నారు. కేంద్రంలో ఉండే బిజెపి ప్రభుత్వం ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేసే విధంగా బడ్జెట్లో కోత విధిస్తుందన్నారు. అంగన్వాడీలకు జీతాలు పెంచాలని, ఐసిడిఎస్‌ను రక్షించుకొనేందుకు బడ్జెట్లో నిధులు పెంచాలని, సంబంధం లేని యాప్లను రద్దు చేయాలని, పని భారం తగ్గించాలని, గ్రాడ్యుటీని అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ధర్నా చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎస్.జ్యోతేశ్వరరావు, అంగన్వాడి యూనియన్ నాయకులు శోభారాణి, వెంకటలక్ష్మి, నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల ద్వారా సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర - అనంతగిరి: టోకూరు పంచాయతీలో సర్పంచ్ కిల్లో మోస్య అధ్యక్షతన గ్రామ సభ ఏర్పాటు చేశారు. గ్రామసభలో సర్పంచ్ కిల్లో మోస్య మాట్లాడుతూ గ్రామ సభ ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ గ్రామ సభకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీకి రావాల్సిన నిధులు సకాలంలో విడుదల చెయడం లేదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

అనంతరం టోకూరు పంచాయతీ బి.కంబవలస, రాయవలస రెవెన్యూ పరిధిలోని గిరిజనులు సాగు భూమి విజయనగరం పీవిటీ రాజులకు ఇవ్వ రాదని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నక్క రవికుమార్, ఉప సర్పంచ్ గెమ్మెల నర్సన్న, మాజీ సర్పంచ్ సారా దొన్ను, వార్డు సభ్యులు పూజరి లక్ష్మణ్, గుజ్జెల పద్మ, కొర్రా పార్వతి, శిరగం ప్రసాద్, చంద్రన్న, గిరి చైతన్య స్వచ్ఛంద సంస్థ కొరుబారికి చందర్రావు, సీపీఎం పార్టీ నాయకులు గెమ్మెల దేవన్న , వాలంటీర్లు మద్దు శాంతి, ప్రశాంతి, అప్పలస్వామి, సునీత తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల డిమాండ్లు పరిష్కరించాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: న్యాయవాదుల డిమాండ్లు పరిష్కరించాలని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ మంగళవారం అనకాపల్లి యూనిట్ ఆధ్వర్యంలో న్యాయస్థానముల భవన సముదాయం వద్ద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాయిలక్ష్మణ్ అధ్యక్షతన నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయ వాదులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ అనకాపల్లిలో అద్దె బిల్డింగ్ కాకుండా ప్రభుత్వం నూతన కోర్టు బిల్డింగ్‌ను నిర్మించాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి గూండాల పాశవిక దాడుల నుండి న్యాయవాదులకు రక్షణ కల్పించాలని, న్యాయవాదులు మరణిస్తే చెల్లించే డెత్ ఫండ్‌ను 10 లక్షలకు పెంచాలని, న్యాయవాదుల సంక్షేమం కోసం తక్షణమే 100 కోట్లు విడుదల చేయాలని, లానేస్తం నిధుల్ని సక్రమంగా విడుదల చేయాలన్నారు. ఈ దర్నాలో ఐఏఎల్ ప్రతినిధులు మళ్ల మాధవరావు, హరశ్రీనివాసరావు, బాబు, కార్యదర్శి అడపా. సుధాకర్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్.శ్రీనివాస్, న్యాయవాదులు సురేష్, రెడ్డి నాయుడు, ఆడారి శరత్, జి.రేణుకాదేవి, గోవింద్, జిఆర్ఎస్ కుమార్, కే.చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో ముద్దాయికి జీవిత కాలం కఠిన కారాగార శిక్ష

విశాలాంధ్ర - పాయకరావుపేట: హత్య కేసులో ముద్దాయికి జీవిత కాలం కఠిన కారాగార శిక్ష విధిస్తూ విశాఖపట్నం 12వ ఎడిజె కోర్టు తీర్పు చెప్పింది. 2015 అక్టోబర్ 1వ తేదీన జరిగిన హత్యకు సంబందించి పోలీసులు అందించిన వివరాల ప్రకారం బొల్లం రాజ్యలక్ష్మి భర్తను విడిచిపెట్టి తన తల్లితోపాటు ఇద్దరు పిల్లలతో పట్టణంలోని ఇందిరా కాలనీలో జీవనం సాగిస్తుంది. ఇంటి పక్కనే ఉన్న రావాడ ఏసు అనే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకొని లింగాలకాలనీలో సహజీవనం చేసింది. సహజీవనం చేస్తున్న బొల్లం రాజ్యలక్ష్మిని అడ్డు తొలగించుకుందామని రావాడ ఏసు కోపంలో రాజ్యలక్ష్మి తలను పనస చెట్టుకి ఆనించి, కడియంతో గెడ్డం కింద కొట్టడంతో రాజ్యలక్ష్మి మృతి చెందింది.

అప్పట్లో ఇన్‌స్పెక్టర్లు కె.వెంకట్రావు, జి.రాంబాబు కేసు దర్యాప్తు నిర్వహించిన కోర్టులో వాదనలు వినిపించారు. ఈ మేరకు రావాడ ఏసుకు జీవితకాలం కఠిన శిక్ష, రూ.5 వేలు జరిమానా విధించింది. రూ.5వేలు జరి మానా చెల్లించని పక్షంలో మరో 3నెలలు సాదారణ జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు చెప్పినట్లు పోలీసులు తెలిపారు.

అభివృద్ధి బాటలో మారుమూల గ్రామాలు

ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

విశాలాంధ్ర - హుకుంపేట: సిఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో శివారు గ్రామాల సైతం అభివృద్ధి బాట పట్టిందని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం భీమవరం పంచాయతీ కేంద్రంతో పాటు రామచంద్రపురం, చిట్టంపాడు గ్రామల్లో ఆయన పర్యటించారు. గ్రామాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు. గిరిజన ప్రాంతంలో కనీసం రోడ్డు సౌకర్యం లేని గ్రామాలను గుర్తించి ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్లు, మంచి నీరు సమస్య తీరుస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గతంలో సెల్ సిగ్నల్ లేక ఇబ్బందులు పడుతున్న విషయం గుర్తించి మారు మూల గ్రామాల్లో సెల్ టవర్లు ఏర్పాటు చేసి సిగ్నల్ సమస్య తీర్చిన ఎకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల ఇన్చార్జి రామకృష్ణ, మండల హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ ఎం.గౌరీశంకర్, నైని రజిని, స్థానిక సర్పంచ్ నైనీ సన్నిబాబు, వైసీపీ మండల నాయకులు సుబ్బారావు, మురళి, సూర్యం, సింహాచలం పాల్గొన్నారు.

గిరి విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలి

విశాలాంధ్ర - మారేడుమిల్లి: ఏజెన్సీలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులపై అన్ని విషయాలలో ప్రత్యేక దృష్టి పెట్టాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే సంబంధిత అధికారులను ఆదేశించారు. మారేడుమిల్లి బాలికల ఆశ్రమ పాఠశాలను మంగళవారం ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ముందుగా స్టోర్ రూమ్, క్లాస్ రూములు, విద్యార్థులు పడుకునే బెడ్లు, వంటశాలను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ ప్రతి ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యతోపాటు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. విద్యార్థులకు ప్రభుత్వ నిబంధన ప్రకారం ఆహార పదార్థాలు మెనూ ప్రకారం అమలు చేయాలని అన్నారు. అనంతరం ఏపీ ఆర్ స్కూలు, జూనియర్ కాలేజీని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బిఎస్ కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు యాజమాన్య వైఖరి మారాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: విశాఖ స్టీల్ కార్మికుల నూతన వేతనాల అమలుపై యాజమాన్య వైఖరి మారాలని స్టీల్ సీఐటీయూ గౌరవ అధ్యక్షులు జె.అయోధ్యరామ్ డిమాండ్ చేశారు. స్టీల్ సిఐటియు వర్కింగ్ కమిటీ సమావేశాన్ని ఉక్కునగరం యూనియన్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. అయోధ్యరామ్ మాట్లాడుతూ స్టీల్ కార్మికులు నూతన వేతనాల అమలకై గడచిన 14 మాసాలుగా ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ విషయమై కార్మికుల్లో ఉన్న అసంతృప్తి మరింత పెరిగితే స్టీల్ ప్లాంట్ ఉత్పత్తిపై ఈ ప్రభావం పడుతుందని ఆయన వివరించారు. దీనిని ఎదుర్కోవడం ఎవరి వల్ల కాదని కనుక ఈ పరిస్థితులను చక్కదిద్దవలసిన బాధ్యత యాజమాన్యంపై ఉందని తెలిపారు. యాజమాన్యం మొండిగా ప్రభుత్వ ఆదేశాలనే అమలు చేస్తామని మీనమేషాలు లెక్క పెడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కొక తప్పదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి, స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్, స్టీల్ సిఐటియు నాయకులు బి.అప్పారావు, టివికె రాజు, కె.గంగాధర్, యు.వెంకటేశ్వర్లు, పుల్లారావు, మరిడయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలపై ర్యాలీ

విశాలాంధ్ర - చోడవరం: పీడీఎస్‌ఓ విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై విద్యార్థులు మంగళవారం ఆందోళన, ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన చేసారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌ఓ జిల్లా నాయకులు సియ్యాద్రి రుద్రి మాట్లాడుతూ నూతన విధానాలతో విద్యా రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాశనం చేస్తున్నాయన్నారు. విలీనం పేరుతో 3,4,5 తరగతులను 3 కిలోమీటర్ల పరిధిలో ఉన్న హైస్కూల్లో కలిపి, మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల ప్రాథమిక పాఠశాలల మూసివేతకు ప్రభుత్వం పూనుకుంటుందని తెలిపారు. మన ప్రాంతంలో ఉన్న గవరవరం, లక్కవరం తదితర హైస్కూల్స్‌లో విలీన ప్రక్రియ జరిగిపోయిందని తెలియజేశారు. అలాగే పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం, సీబీఎస్ఈ సిలబస్, బైజూస్ - ట్యాబులు, సెమిస్టర్ పద్ధతి, టోఫెల్ పరీక్ష ...ఇలా అనేక అస్తవ్యస్త విధానాలు ప్రవేశపెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీడీయస్‌ఓ నాయకులు ఎ.మౌనిక, ఎం.సన్యాసయ్య, శ్రీ హరి, మిత్ర, రాజేష్, అనీల్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

వంగవీటి మోహన్‌రంగా జయంతి

విశాలాంధ్ర - పాయకరావుపేట: స్వర్గీయ వంగవీటి మోహన్‌రంగా 76వ జయంతి పాయకరావుపేటలో జీవిఆర్ నగర్ వద్ద కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. వంగవీటి మోహన్‌రంగా విగ్రహానికి పూలమాలలు వేశారు. వంగవీటి మోహన్‌రంగా గురించి పలువురు నాయకులు కొనియాడారు. ఈకార్యక్రమంలో కాపు నాయకులు తోట నగేష్, గూటూరు శ్రీనివాసరావు, యాళ్ల వరహాలబాబు, జగతా శ్రీను, జివివి సత్యనారాయణ, జగతా శ్రీధర్, కర్రి శ్రీను, బోయిడి రాజబాబు, వెండి నాగేశ్వరరావు, రామకృష్ణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని గుంటపల్లి గ్రామంలో వంగవీటి మోహన్‌రంగా 76వ జయంతి పురస్కరించుకొని విగ్రహానికి నాయకులు గెడ్డం బుజ్జి పూలమాలలు వేశారు.

ఎంఈఓగా సుందర్‌రావు



విశాలాంధ్ర - దుంబ్రిగూడ: జిల్లా వ్యాప్తంగా ఇటీవల జరిగిన మండల విద్యాశాఖ అధికారులు (ఎంఈఓ) నియామకాల ప్రక్రియలో భాగంగా దుంబ్రిగుడ మండలంలోని నూతన ఎంఈఓగా ఎస్.సుందర్‌రావు నియమితులయ్యారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఎంఈఓకు ఈ సందర్భంగా యుటిఎఫ్ అల్లూరి సీతారామరాజు జిల్లా కౌన్సిలర్ పెలుమల చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు హుస్సేన్, నాగేశ్వరరావులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ అందరి సహకారంతో మండల విద్యాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

అంగన్వాడి కేంద్రాన్ని పీడీ పరిశీలన

విశాలాంధ్ర - అనంతగిరి: మండలంలోని గుమ్మ పంచాయతీ కేంద్రంలో అంగన్వాడి కేంద్రాన్ని ఐసిడిఎస్ పీడీ సూర్యలక్ష్మి మంగళవారం సందర్శించారు. అంగన్వాడి కేంద్ర భవనం శిథిలావస్థలో ఉండడం ప్రమాదకరంగా ఉండడంతో భవనాన్ని తక్షణమే ఖాళీ చేసి ప్రైవేటు అద్దె గదిని తీసుకొని కేంద్రాన్ని నిర్వహించాలని ఈ సందర్భంగా ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు శెట్టి నీలవేణి, ఐసిడిఎస్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారిణి అచ్యుత, సర్పంచ్ రాములమ్మ, పిఎసిఎస్ చైర్మన్ కృష్ణమూర్తి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ అందజేత

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండలం జమ్మాదేవిపేట గ్రామ జనసేన యువతకు మాడుగుల నియోజకవర్గ నాయకులు రాయపరెడ్డి కృష్ణ ఒక క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా రాయపురెడ్డి కృష్ణ మాట్లాడుతూ జనసేన పార్టీకి ఎన్నో విధాలుగా అండదండలుగా ఉన్న యువత ప్రోత్సహించే విధంగా ఈ యొక్క క్రీడా పరికరాలు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

వరల్డ్ మెకానికల్ డే

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: కూర్మన్నపాలెంలో వరల్డ్ మెకానికల్ డే సందర్భంగా స్టీల్ సిటీ టూ వీలర్స్ మోటర్ మెకానిక్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాధం (జగన్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ర్యాలీ నిర్వహించి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు రాజన్ రాజు, అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ సత్తిబాబు, వైస్ ప్రెసిడెంట్ భీష్మ, సెక్రటరీ బివి ప్రసాద్, క్యాసేరు నాడిపి రెడ్డి నాయుడు, జాయింట్ సెక్రటరీ సత్యనారాయణ, జాయింట్ కేసారు సంతోష్, సలహాదారులు సారేపల్లి బంగార్రాజు, మెంబర్లు వెంకటేష్, గోపి, గౌరీ, సురేష్, నాయుడు, కుమారు, సత్య, బుల్లెట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

రెండు కార్లను ఢీకొన్న టిప్పర్

విశాలాంధ్ర - చింతూరు: చింతూరు మండలంలోని మద్దిగూడెం గ్రామ జంక్షన్ వద్ద మంగళవారం ఒక టిప్పరు ఎదురుగా ఉన్న కార్లను ఢీకొంది. దీంతో కార్లు నుజ్జు నుజ్జు అయ్యాయి. వివరాల్లోకి వెళితే చింతూరు మండలంలో గిరిజనులు భూమి పండుగ చేసుకునే క్రమంలో రహదారులపై వాహనాలు ఆపి పండుగ మామూలు అడుగుతుంటారు. ఈ క్రమంలో మంగళవారం మద్ది గూడెం గ్రామ గిరిజన మహిళలు రహదారిపై వచ్చి వాహనాలు ఆపి చందాలు వసూలు చేస్తుండగా అది గమనించని టిప్పర్ డ్రైవర్ ముందుగా ఉన్న కార్లను ఢీకొన్నాడు. అంతేకాక మడకం కన్నమ్మ (60) అనే గిరిజన మహిళ కాళ్ళు విరిగాయి. ఈ ఘటన జరిగిన అనంతరం గాయాలైన మహిళ ను హుటా హుటిన ఆస్పత్రికి తరలించినట్లు డిప్యూటీ డీయం అండ్ హెచ్‌ఒ పుల్లయ్య తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

జగనన్న సురక్ష సద్వినియోగపరచుకోండి

విశాలాంధ్ర- వి.ఆర్.పురం: జగనన్న సురక్ష పథకాన్ని లబ్ధిదారులు సద్వి నియోగ పరుచుకోవాలని వ్యవసాయ శాఖ పాలకమండలి సభ్యులు ముత్యాల శ్రీనివాసరావు, సచివాలయాల మండల కన్వీనర్ బొడ్డు సత్యనారాయణ పేర్కొన్నారు. మండలంలోని వడ్డిగూడెం సచివాలయంలో సర్పంచ్ సోడి నరసమ్మ అధ్యక్షతన మంగళవారం స్థానిక తాసిల్దార్ ఎస్. శ్రీధర్, ఎంపీడీవో పంచాయతీ సెక్రెటరీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎటపాక డివిజన్ విజిలెన్స్ ఎస్ సి ఎస్ టి అండ్ మానిటరింగ్ కమిషన్ సభ్యులు చిక్కాల బాలు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం చాల మంచి కార్యక్రమమని ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి కె.సుజాత, వడ్డిగూడెం వైస్ ఎంపిపి ముత్యాల భవాని, జెడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి, వైస్ సర్పంచ్ కోట్ల శ్రీను, రేఖపల్లి ఎంపీటీసీ బంధం విజయలక్ష్మి పాల్గొన్నారు.

వంతల గోపినాథ్‌కు మాతృ వియోగం

విశాలాంధ్ర - చింతపల్లి: కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ విభాగం రాష్ట్ర కో కన్వీనర్ వంతల గోపినాథ్‌కు మాతృ వియోగం కలిగింది. ఆయన తల్లి కాసులమ్మ(70) మంగళవారం సాయంత్రం గుండెనొప్పి అని చెప్పడంతో కుమారుడైన గోపీనాథ్ ఆసుపత్రికి తీసుకువెళ్ళాలి అనే ప్రయత్నం చేస్తుండగానే నిమిషం వ్యవధిలోనే కాసులమ్మ మృతి చెందింది. కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షుడు వంతల సుబ్బారావు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సాగిన కృష్ణ పడాల్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రా సూరిబాబు, మండల అధ్యక్షుడు లకే రమణ, యూ డబ్ల్యు ఈ సీ పాడేరు నియోజక వర్గ అధ్యక్షుడు శ్రీను, రామచంద్ర, పార్టీ నాయకులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు కాసులమ్మకు ఘన నివాళులర్పించారు.

బ్రహ్మకుమారీల సేవా కార్యక్రమాలు అభినందనీయం

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 40వ వార్డు పరిధి మల్కాపురం పోలీస్ స్టేషన్లో బ్రహ్మకుమారిస్ వారి ఆధ్వర్యంలో ఎస్ఐ దేవుడుమ్మకి, పోలీస్ సిబ్బందికి సత్కారాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మకుమారీస్ శ్రీహరిపురం బ్రాంచ్ సిస్టర్స్ సింధు, అనురాధ, భవాని, బ్రదర్ చిన్న అప్పారావు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం అన్నారు. బ్రహ్మకుమారీస్ వారి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు ద్వారా ప్రజలకు మంచి మెసేజ్ ఇస్తున్నారని అన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలం తామరం గ్రామానికి చెందిన మైచర్ల వేణు ఇటీవల ఆకస్మికంగా మరణించడం జరిగింది. దీంతో వేణు స్నేహితులు పైల సురేష్, చింతకాయల రాము 70,000 వేల రూపాయలు నగదు ఆర్థిక సాయంగా వేణు భార్యకు అందచేశారు. వీరిని స్థానికులు అభినందించారు.

జగనన్న సురక్ష ఓ సువర్ణావకాశం

విశాలాంధ్ర - అనంతగిరి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు ఒక సువర్ణ అవకాశం అని అనంతగిరి ఎంపీపీ శెట్టి నీలవేణి వ్యాఖ్యానించారు. మండలంలో అనంతగిరి, గుమ్మ గ్రామ సచివాలయాల పరిధిలో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమం ప్రజలకు వివరించారు. అర్హులైన అభ్యర్థులు మిగిలి ఉంటే వారికి సైతం సంక్షేమ ఫలాలు దక్కే విధంగా ఈ జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమాలలో జడ్పిటిసి దిసరి గంగరాజు, సురక్ష ప్రత్యేక అధికారిని సూర్యలక్ష్మి, ఎంపీడీవో కుమార్, తాసిల్దార్ రాంబాయి, ఈఓఆర్డి గోపాలకృష్ణ, ఆర్ఐ మల్లన్న, లక్ష్మీకాంత్, సర్పంచులు సోమేల రుతూ, కురడబోయిన రాములమ్మ, పెద్ద బిడ్డ ఎంపీటీసీ జయశ్రీ, కో ఆప్షన్ సభ్యుడు షేక్ మదీనా, వైసీపీ మండలాధ్యక్షుడు శెట్టి ఆనంద్, పార్టీ నాయకులు శెట్టి లక్ష్మణరావు, ఆర్.స్వామి, జి.మధుసూదన్, శ్రీను, పిఎస్సిఎస్ చైర్మన్ కృష్ణమూర్తి, వంశీ, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షకు 996 దరఖాస్తులు

విశాలాంధ్ర - సీలేరు: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్ధిదారులు నేరుగా మీ గ్రామంలో ఉన్న చివాలయంలోనే 11 రకాల ధృవీకరణ పత్రాలను పొందవచ్చునని జికేవీధి ఎంపిడిఒ వై.ఉమామహేశ్వరావు అన్నారు. సీలేరులో మంగళవారం జగనన్న సురక్షా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సీలేరు సచివాలయ పరిధిలో గ్రీవెన్స్‌లో 996 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఎంపిటిసి పిల్లా సాంబమూర్తి, సర్పంచ్ కె.వల్లిప్రసాద్, డిటి కుమారస్వామి, ఏఈ జ్యోతిబాబు, ఏపిఒ రాంప్రసాద్, ఆర్ఐ మహదేవ్, కార్యదర్శి శ్రీనివాసరావు, వీఆర్వో శ్రీను, వైసిపి నాయకులు స్వర్ణలత, బలరామ్, బుజ్జి, వెంకటరావు పాల్గొన్నారు.

రామానాయుడు స్టూడియోను సందర్శించిన ఆదర్శ్ డిగ్రీ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర - పెందుర్తి: నూతన విద్యా విధానం 2020 గైడ్ లైన్స్ ప్రకారం పెందుర్తి ఆదర్శ్ డిగ్రీ కళాశాల విద్యార్థులు రామానాయుడు స్టూడియోను సందర్శించినట్లు ప్రిన్సిపల్ ఎన్.ఈ. ఫ్లోరా తెలియచేసారు. బి కామ్, బిబిఏ విద్యార్థులు హిస్టరీ లెక్చరర్ డి.సింహాచలం ఆధ్వర్యంలో స్టూడియో సందర్శించి అడ్వర్టైజింగ్, ప్రస్తుత డిజిటల్ అడ్వర్టయిజింగ్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థినిలకు లెక్చరర్ ఫాతి మున్నిశా బేగం బాధ్యత వహించి పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఏ.శ్రీనివాస్, ఎన్.బల్హాన్, ఏఓ జి..రవిబాబులు పాల్గొన్నారు. ఈ క్షేత్ర పర్యటనలో పాల్గొన్న విద్యార్థులను, అధ్యాపకులను ఆదర్శ్ డిగ్రీ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ టి.థియోఫిలస్ అభినందించారు.

రూ.కోటితో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం

విశాలాంధ్ర - నర్సీపట్నం: నర్సీపట్నం మున్సిపాలిటీ లోని ఐదు సచివాలయాల పరిధిలో ఉన్న 15, 16 , 19, 20, 21,28 వార్డులకు రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం కోసం కోటి రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. మంగళవారం 15వ వార్డులో గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, 15వ వార్డు కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొర, కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, బేతిరెడ్డి రత్నం, టౌన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏకాశివ, వైసిపి నాయకులు లోకవరపు శారద, అన్నపూర్ణ వరలక్ష్మి కన్నా యాదగిరి శేషు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో పాత్రికేయుడు మృతి

విశాలాంధ్ర - జీకే వీధి: గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న జీకే వీధి మండల ప్రజా జ్యోతి పాత్రికేయుడు మాదిరి బాలకృష్ణ మంగళవారం చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. వివరాల్లోకి వెళ్తే గూడెం కొత్తవీధి మండలం దొడ్డికొండ గ్రామానికి చెందిన మాదిరి బాలకృష్ణ గతంలో పలు దినపత్రికలలో పాత్రికేయునిగా పనిచేశారు. ప్రస్తుతం ప్రజాజ్యోతి దినపత్రికలో పాత్రికేయుడిగా పనిచేస్తున్నారు. తన స్వగ్రామమైన దొడ్డికొండలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించ బడుతుందని బాలకృష్ణ సోదరుడు, జీకే వీధి పెన్ పవర్ పాత్రికేయుడు మాదిరి చంటిబాబు తెలిపారు.

ఎంఈఓ అప్పారావుకు సన్మానం

విశాలాంధ్ర - యస్.రాయవరం: ఎస్.రాయవరం మండల విద్యాశాఖ అధికారి 1గా బాధ్యతలు స్వీకరించిన అప్పారావును దార్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. సోమవారం ఎంఈఓ 1 బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా దార్లపూడి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రమణిశ్రీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. విద్యాభివృద్ధికి తమకు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు సుప్రీం తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ చెల్లించాలి

విశాలాంధ్ర - జి.మాడుగుల: రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 10, 11 న జిల్లా కలెక్టర్ కార్యాలయల వద్ద తలపెట్టిన 36 గంటల నిరసన కార్యక్రమం జయప్రదం చేయాలని జి. మాడుగుల మండలంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షులు గిడ్డి మోధకొండమ్మ, కార్యదర్శి వరహాలమ్మలు మాట్లాడుతూ అంగన్వాడీలకు తెలంగాణ కంటే అదనంగా వేతనాలు పెంచుతామన్న రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు సత్యవతి, భవానీ, పూర్ణ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఐఏఎల్ ధర్నా

విశాలాంధ్ర - విశాఖ: భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్) రాష్ట్ర కమిటీ పిలుపు మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు విశాఖపట్నం కోర్టుల సముదాయం ప్రధాన గేటు బయట న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని విశాఖ నగర, జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదులకు ఇవ్వాల్సిన 75 కోట్ల రూపాయలు వెంటనే మంజూరు చేయాలని, చనిపోయిన న్యాయవాదులకు మ్యాచింగ్ గ్రాంట్ కింద రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 30 కోట్లు రూపాయలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జాతీయ కార్యదర్శి కె.ఎస్. సురేష్ కుమార్ ధర్నాను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిజెఆర్ అజయ్ కుమార్, నగర అధ్యక్షురాలు డి.మంజులత, సీనియర్ న్యాయవాది లక్ష్మి రాంబాబు, జాతీయ కార్యవర్గ సభ్యురాలు భగవతి, న్యాయవాదులు ఉమారాణి, మాధురి, వి.ఆర్.ఝాన్సీ, షరీఫ్ అహ్మద్, సుశీల తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.

ఘనంగా మన్యం వీరుడు అల్లూరి జయంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ప్రజల గుండెల్లో నిలిచిపోతారని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. మంగళవారం ఆమె విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా బీచ్ రోడ్ పార్కు హోటల్ వద్ద అల్లూరి విగ్రహానికి జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ తో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీష్, ఉత్తర నియోజవర్గ సమన్వయకర్త కేకే రాజు, జీవీఎంసీ అదనపు కమిషనర్లు శ్రీనివాసరావు, వర్మ, పట్టణ ప్రణాళిక అధికారి సునీత, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసు దేవరాజు, కార్యదర్శి నల్లనయ్య, పర్యవేక్షక ఇంజనీర్లు కృష్ణారావు, సత్యనారాయణ , రాజు రవి, శ్యాంసన్ రాజు, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించింది. మంగళవారం సంస్థ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి, డైరెక్టర్లు బి.రమేష్ ప్రసాద్, డి.చంద్రం, ఎ.వి.వి.సూర్యప్రతాప్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు అచ్చి రవికుమార్, వి.విజయలలిత, డి.సుమన్ కళ్యాణి, ఓ.సింహాద్రి, జె.శ్రీనివాసరావు, ఎం.రవీంద్ర, పి.శ్రీనివాస్, జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజును ఆదర్శంగా తీసుకుని అందరూ చైతన్యవంతులు కావాలని, అన్ని విషయాల పట్ల అవగాహన పెంపొందింప చేసి ప్రజలలో చైతన్యం నింపాలని సంయుక్త కలక్టర్ జె. శివ శ్రీనివాసు పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు జయంతిని పురష్కరించుకొని మంగళవారం కలక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న జేసి మాట్లాడుతూ, మన్యం వీరుడైన అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని, అల్లూరి సీతారామరాజును ఆదర్శంగా తీసుకొని దేశ సేవలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి రత్నకుమారి, జి.మాడుగుల జెడ్పిటిసి డా. ఎం వెంకటలక్ష్మి, డిఆర్ఓ పి. అంబేద్కర్, తహసిల్దార్ త్రినాధారావు నాయుడు, కలక్టరేట్ సిబ్బంది, సమాచార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆనందపురం: విప్లవ జ్యోతి, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా ఆయన పుట్టిన స్వగ్రామం పాండ్రంగిలో జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భీమిలి జనసేన నాయకులు శాఖరి శ్రీనుబాబు, కృష్ణయ్య, చందర్రావు, పరిమి భువ నేశ్వరి, దుక్క వెంకటరావు, నాగోతి అమరావతి, తాడివాడ శివకృష్ణ, వెన్ని బంగారు నాయుడు, సారధి, కృష్ణ, మీసాల నాగేశ్వరరావు, ప్రశాంత్ కుమార్, నాయుడు పాల్గొన్నారు.

వి.మాడుగుల: అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలు మాడుగులలో మంగళవారం ఘనంగా జరిగాయి. మన్యం జ్యోతి సేవా సంఘం సభ్యులు గౌరీపట్టపు వెంకటరమణ లాయర్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆటో యూనియన్ సభ్యులు, వర్తక సంఘం సభ్యులు మరికొంతమంది యువకులు కలిసి ఈ వేడుకల్లో పాల్గన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

సీలేరు: అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను సీలేరులో మంగళవారం నిర్వహించారు. సీలేరు ఎస్టీ ఎస్సీ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక పోస్టాఫీసు సెంటర్ వద్ద గల అల్లూరి విగ్రహం వద్ద నిర్వహించిన వేడుకల్లో ఏపి జెన్‌కో సూపరిండెంటెంట్ ఇంజనీర్ కెకెవి.ప్రశాంత్‌కుమార్, ఈఈలు ప్రభాకరరావు, లక్ష్మీనారాయణలు ముఖ్య అతిథిగా హాజరై అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పిల్లా సాంబమూర్తి, ఎస్టీ, ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, సర్పంచ్ కె.వల్లిప్రసాద్, ఏపి జెన్‌కో ఏడిఈ అప్పలనాయుడు, జెన్‌కో ఇంజనీర్లు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గొలుగొండ: విప్లవ వీరుడు స్వతంత్ర సమరయోధుడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు, జడ్పిటిసి వెంకటగిరి బాబు, ఏ ఎల్ పురం ఎంపీటీసీ చింతల బుల్లి, ప్రసాద్, కృష్ణ దేవి పేట సర్పంచ్ వందిరి సత్యనారాయణ, వైసీపీ సేవాదళ్ కన్వీనర్ సేనపతి రమేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

తగరపువలస: ఆంగ్లేయుల గుండెల్లో భయంకరమైన వాతావరణాన్ని సృష్టించిన విప్లవజ్యోతి, మన్యం వీరుడు మన అల్లూరి సీతారామరాజు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. అల్లూరి సీతారామరాజు 125వ జయంతిని పురష్కరించుకొని భీమిలి జోన్ 3వ వార్డు తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. గంటా నూకరాజు, ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్రకుమార్, 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండలు అల్లూరి నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంకురుభుక్త జోగారావు, నాయకులు కొక్కిరి అప్పన్న, రాజగిరి రమణ, గండిబోయిన పోలిరాజు, కోనాడ నారాయణరావు, కంచెర్ల కామేష్, వియ్యపు పోతురాజు, యానాపు శ్రీను, కందుల సుందర్ రావు, జలగడుగుల మురళి, కుప్పిల గురుమూర్తి, శ్రీనివాసరావు, సురేంద్ర, మహేష్, అప్పికొండ నర్సింగరావు, వాసుపల్లి వంశీ, దౌలపల్లి హరీష్, మట్టా కొండ, సత్తరవు చిన్న తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకల్లో పాల్గొని అరకు ఎంపీ గొడ్డేటి మాధవి నివాళులు అర్పించారు. విశాఖ రుషికొండ పరిధిలో ఉన్న గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ మిషన్ ప్రాంగణంలో నిర్వహించిన అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకల్లో రాష్ట్ర డిప్యూటీ సీఎం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర, జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ తదితరులతో కలిసి ఎంపీ మాధవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ జివిఎంసి మేయర్ గొలగాని వెంకట హరి కుమారి, జిసిసి చైర్పర్సన్ శోభా స్వాతి రాణి, జిసిసి ఎండి సురేష్, ట్రైకార్ ఎండి రవీంద్రబాబు, గిరిజన సంక్షేమ శాఖ ఉన్నత అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని మన్యం వీరులకు నివాళులర్పించారు.

భీమిలి: విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా భీమిలి బీచ్ వద్ద ఉన్నటువంటి అల్లూరి సీతారామరాజు పార్క్‌లో స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి భీమిలి జీవీఎంసీ 3వ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 3వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు, శ్రీ నూకాలమ్మ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వాసుపల్లి కొండబాబు, మాజీ కౌన్సిలర్ కదిరి ఎల్లాజీ, ప్రధాన కార్యదర్శిలు ఎర్నింటి అచ్చిబాబు, పిన్నింటి యర్రయ్యరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు కోండ్రు రామసూరప్పడు, ఎస్సీ సెల్ అధ్యక్షులు అనపర్తి సూర్యప్రకాష్ రావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బషీర్, దివ్యాంగుల అధ్యక్షులు బోని శ్రీను,మాజీ కౌన్సిలర్ మైలపల్లి లక్ష్మణరావు, బాకీ రమణారెడ్డి, గోరపల్లి సన్యాసిరావు,బోని సంజీవరావు, ప్రగడ చంటి,గేదెల సత్యనారాయణ, పీతల శంకర్రావు, వాసుపల్లి ఎల్లాజీ, మహమ్మద్ అస్లాం, భాష, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

యస్.రాయవరం: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ధర్మవరం, గుడివాడ, గుర్రాజుపేట, లింగరాజుపాలెం తదితర గ్రామాల్లో అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధర్మవరం గ్రామంలో సిపిఎం నాయకులు ఎం. అప్పలరాజు ఆధ్వర్యంలో చేసిన కార్యక్రమంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటాలను అప్పలరాజు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: విప్లవవీరుడు, మన్యందొర అల్లూరి సీతారామరాజు 125 జయంతిని రాజవొమ్మంగి పోలీసులు ఘనంగా జరిపారు. ఎస్ఐ టిజిఎస్ ప్రసాద్ గ్రామస్తులతో కలిసి అల్లూరి దాడి చేసిన పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జికేవీధి: అల్లూరి సీతారామరాజు యువజన రైతు మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతిని జికేవీధిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతపల్లి మండలం స్వర్గీయ కీర్తిశేషులు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పాంగి సత్యనారాయణ, ఎండి.నాజర్‌వల్లి, బౌడు రామ్మూర్తి, బౌడు రాజారావు, బేర రామలింగంపడల్, మాజీ చింతపల్లి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు సొంటెంగి నీలమ్మ జ్ఞాపకార్థం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బర్రా నాగరాజు ఆర్థిక సహాయంతో పికె.గూడెం, నూతులు, బద్దమాన్ పాకలు గ్రామాల 126 మంది విద్యార్థిని విద్యార్థులకు అల్లూరి సీతారామరాజు యువజన రైతు మహిళా సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ముక్కలి కళ్యాణి, గుంట బుజ్జిబాబులు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు యువజన రైతు మహిళా సంక్షేమ సంఘ సభ్యులు కొర్ర రాంబాబు, ఒంపూరు కృష్ణంరాజు, ముక్కలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మాకవరపాలెం: మాకవరపాలెం మండలం తామరం గ్రామంలో అల్లూరి సీతారామరాజు 125వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల అల్లూరి విగ్రహానికి వైసిపి నాయకులు హరిబాబు, కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ అయ్యన్న, సచివాలయ కన్వీనర్ శ్రీధర్, ఉప సర్పంచ్ ప్రసాద్, మాజీ ఉప సర్పంచ్ శ్రీను, వైసిపి మండల కమిటీ సభ్యులు బాబురావు, వైసిపి గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు దొరబాబు, గృహసారధులు నాగేశ్వరరావు, నాయుడు, రాము తదితరులు ఘనంగా నివాళ్లు అర్పించారు.

చింతపల్లి : విప్లవ జ్యోతి, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలను మంగళవారం చింతపల్లిలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని హనుమాన్ కూడలి వద్ద గల అల్లూరి సీతారామరాజు నిలువెత్తు విగ్రహానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వేడుకల్లో ఆ పార్టీ అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి జ్ఞానేశ్వరి పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి అల్లూరి విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు, చౌడుపల్లి మాజీ సర్పంచ్ దేపూరు వెంగళయ్య, అరకు పార్లమెంట్ టీసీ సెల్ ఉపాధ్యక్షులు లక్కోజు నాగభూషణం, చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆనంద్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు కాసింవల్లి, టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు వంతల వెంకట్, మండల ప్రధాన కార్యదర్శి నగేష్ ,కోరాబు స్వర్ణ, ఎన్ ఎస్ ఎఫ్ ఉపాధ్యక్షులు లోకేష్, మండల తెలుగు యువత అధ్యక్షుడు వి గణపతి తదితరులు పాల్గొన్నారు.

చోడవరం: సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో మంగళవారం చోడవరం పాత బస్టాండ్ ఆవరణలో అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సి.పి.ఐ. నేతలు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేమాల నరసింగరావు, పత్తి సత్తిబాబు, జూరెడ్డి గోవింద, దొడ్డి రమణ, మరియు అనుబంధ ప్రజా సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యేడువాక సత్యారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కరణం ధర్మ శ్రీ గోవాడలోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



దేవరాపల్లి: దేవరాపల్లి మండలంలో అఖిల భారత యువజన సమాఖ్య మండల సమితి ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ఉత్సవాలు నిర్వహించి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు వేమల కన్నబాబు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ మండల కార్యదర్శి గరికిన రాజు, మెడికల్ హెల్త్ డిపార్ట్మెంట్ చెల్లి బోయిన కృష్ణ, కార్యకర్తలు రంగన్న,ఎర్నినాయుడు తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో కిరసాని శ్యామ సుందరం సేవ ఆర్గనైజింగ్ ట్రస్ట్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, అరుకు మార్కెటింగ్ డైరెక్టర్ కిరసాని రామదాసు ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరీ సీతారామరాజు124 వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో 50 మంది విధ్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిల్ తదితర సామగ్రిని పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు బి బాలాజీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దుంబ్రిగూడ: మన్యం వీరుడు, విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు 125వ జయంతిని దుంబ్రిగుడ కేంద్రంలోని మంగళవారం స్థానిక అల్లూరి సీతారామరాజు యువజన సేవా సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. అల్లూరి జయంతిని పురస్కరించుకుని జగనన్న సేవా ట్రస్ట్ చైర్మన్ కమ్మిడి నిర్మల, టి ఎన్ టి యు సి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మండ్యగురు స్వామిలు హాజరై అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన సేవా సంఘం సభ్యులు కమ్మిడి సూర్యప్రకాశ్, మండియాగురు నవ సూర్య, తుడుము జగదీష్, మండ్యాగురు అబ్బాస్, గంజాయి సాయి తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: చింతూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత స్వాతంత్రం కోసం పోరాడిన విప్లవజ్యోతి , మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతిని రాజనీతి విభాగం మరియు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె. రత్నమణిక్యం, అధ్యాపకులు యన్ యస్ యస్ పిఓ జి హారతి, జి.వెంకట్రావు, డా వై.పద్మ, ఎమ్. శేఖర్, ఎస్.అప్పనమ్మ, కె. శకుంతల, కె. శైలజ,ఎమ్.నాగమొహనరావు,కె. శ్రీదేవి, సి. హెచ్. రాజబాబు, కె. శ్రీలక్ష్మి,ఆర్. మౌనిక, గౌతమీ, ఏడుకొండలు,సాయికుమార్ పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: జీవీఎంసీ 87 వార్డు పరిధిలో గల లక్ష్మీపురం కాలనీలో క్షత్రియ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 126వ జయంతి ని ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక మాజీ మున్సిపల్ చైర్మన్ వివిఎన్ఎం రాజా పాల్గొని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు 73వ వార్ కార్పొరేటర్ భూపతి రాజు సుజాత, 87వ వార్డు ఇంచార్జ్ కోమటి శ్రీను, జిల్లా కార్యదర్శి ప్రగడవేణుబాబు, ముద్దపు దామోదార్, వాడపల్లి రామచంద్రరాజు,దుగ్గపు దానప్పలు, ఎన్నేటి రమణ,బోండా గోవిందరాజులు, బి గోవింద, బెల్లంకొండ తిలక్ రాజు, హరీష్ వర్మ, కమిటీ సభ్యులుబెల్లంకొండ అప్పలరాజు,సుబ్బరాజు, సన్యాసిరాజు, అశోక్ రాజు, సూర్యనారాయణ, కర్ణం లక్ష్మి లక్ష్మీపురం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మన్యం వీరుడు అల్లూరీ సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా ఎంపీపీ శెట్టి నీలవేణి ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. మండలపరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జయంతి వేడుకలలో పాల్గొని మండల పరిషత్ సిబ్బంది, పలువురు నాయకులతో కలిసి ఆయనకి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమెలరూతు, వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు శెట్టి ఆనంద్,ఎంపీడీఓ ఏ వి వి కుమార్ ఏవో లక్ష్మినారాయణ, సీనియర్ అసిస్టెంట్ రామచంద్రరావు, జూనియర్ అసిస్టెంట్ రాజమ్మ, సి ఓలు సత్యరామ్, త్రిమూర్తి, సీపీఎం నాయకులు నాగులు ,కో అప్షన్ సభ్యుడు షేక్ మదీనా ,ఆర్ ఐ నల్లన్న , వి ఆర్ ఓ రాజేశ్వరి కన్నతల్లి తదితరులు పాల్గొన్నారు.